అల్లుడి ప్రయాణం

శ్రీ కొంపల్లి కోటిలింగం

పాత్రలు:

ఆనందరావు: కథానాయకుడు (అల్లుడు)
రామారావు: ఆనందరావు స్నేహితుడు.
మాధవరావు: ఆనందరావు తండ్రి.
శాంతమ్మ: ఆనందరావు తల్లి.

(మాధవరావు యిల్లు. ఆనందరావు, రామారావు)

రా: ఏమిటి బ్రదర్ అలా దిగులుపడి కూర్చున్నావేం?

ఆ: ఏముందోయి జీవితంలో కల్లా చిక్కైన సమస్య వచ్చి పడింది.

రా: అదేమిటోయి. ప్రక్కన నావంటి మిత్రుడుండగా యింకా భయమెందుకు? నిన్ను ఎటువంటి కష్టంలోంచిఅయినా వడ్డు కీడ్చుకురానూ?

ఆ: నిజమే అందుకనేగా. నీకోసం ఎదురుచూస్తు కూర్చున్నది.

రా: రైట్. మిత్రుడంటే ఆ మాత్రం నమ్మకం వుండన్న మాట. ఏదీ నీ సందేహాన్ని విననియ్యి.

ఆ: సందేహానికేముందిలేగాని చెప్పాలంటే...

రా: సిగ్గుగావుంది కాబోసు.

ఆ: అవునోయి.

రా: అంత సిగ్గుపడే విషయం ఏముంది చెప్మా. ఏమీ తెలియటం లేదే. నువే చెప్పవోయి.

ఆ: ఆ మాత్రం కనుక్కోలేనివాడవు యింకా సలహా ఏమిస్తావులే. సరే. నిన్ను బాధపెట్టటం ఎందుకు? ఇదిగో యీ వుత్తరం చూడు.

రా: (వుత్తరం చదివి నవ్వుతూ) హరి. ఇదటోయి సంగతి. చంపేశావు. పండక్కి మామగారు వుత్తరం వ్రాశారని సంతోషించటం పోయి సమస్య అంటావేమిటోయి.

ఆ: వుండవోయి నాయనా! నీకేం తెలుస్తుందీ బాధ. అత్తవారింటి కెళ్లటం అంటే హల్వా తినటం అనుకున్నావా! అలాగా ఎన్ని ప్రాణాలు బాధపడుతున్నాయి.

రా: అత్తవారింటి కెళ్లటం అంటే ఎగిరిపడాలిగాని సిగ్గుపడటం దేనికి? ఆఁ ఇంతకీ నీ బాధేమిటో చెప్పలేదే.

ఆ: చెప్పనిస్తే కదూ, అది కాదోయి. ఇదే ప్రథమం కదూ. అక్కడ ఏలా సంచరించాలో ఏమిటో తెలియక చచ్చిపోతున్నాను. (విసుగ్గా) ఏమిటో వెళ్లకపోయినా బాగుండును.

రా: విసుక్కుంటే ఏలా మరి? నన్నడగవోయి చెప్తాను. అయినా నీ స్నేహితుడిని అయినందుకు గోళ్లు గిల్లుకుంటూ కూర్చోవటమేనా ఏమిటి? నీ భయం పోగొట్టి లాలించి, ధైర్యవంతుడిగా చెయ్యటం నావిధ్యుక్త ధర్మం కాదటోయి. మాట్లాడవేం? అయినా అంత సిగ్గూ, అంత ధైర్యం, మొగవారికి తగదోయి.

ఆ: ఏం మాట్లాడేది? సరే చెప్పు.

రా: ఇంతకీ నీభయం అక్కడ ఎలాగ మెలగాలనే కదూ.

ఆ: అవును మరి. ప్రారంభించు.

రా: సరేనయ్యా. నీకు రిస్టువాచీ లేదు కదూ.

ఆ: ఊహూ.

రా: ఇబ్బంది లేదులే. ఈ నాలుగు రోజులూ నే నిస్తాను. ముందు నువ్వు వెళ్లేటప్పుడు మహా టిప్‌టప్‌గా వుండాలి.

ఆ: అదేనయ్యా బాబూ. ఎలాగో చెప్పమనేది.

రా: విను. నీకు బట్టలు మంచివే వున్నాయిగా. మొన్న వేశావే. ట్వీడ్ డ్రెస్సు. వెళ్లేరోజున్న అది ఝమాయించేసెయి. నే నిచ్చే రిస్టువాచి తగిలించుకో. కూలింగ్ గ్లాసెస్ వున్నాయి కదూ. ఇంకేం పోకుకి లోటులేదులే. వింటున్నావా?

ఆ: చెప్పవోయ్.

రా: ఆ! ఇంకా షైక్సు మాట్సు వుండనే వున్నవాయె. అబ్బో. యింకేం! దొరగారిలాగ తయారవు. చేతిలో కర్చీఫ్ హాజరుగా వుండాలని తెలుసుకదా! రైలు ప్రయాణంలో జుత్తురేగకుండా చూసుకో. బ్రిలియంటైన్ పూసేస్తే అణిగిపడుంటుందిలే.

ఆ: ఇవన్నీ చెప్పుకొస్తావేమిటి? ఇవేం తెలీనివా ఏం?

రా: అదే మరి. చెప్తే ప్రారంభంనుండీ రావాలి. నాలుగయిదు సూట్లు సూట్‌కేస్‌లో పెట్టేసెయ్యి.

ఆ: అన్నెందుకు! నాలుగురోజులే కదా వుండేది?

రా: వుండాలయ్యా స్వామీ వుండాలి. రోజుకో సూటు మారుస్తూవుండు. సరే అప్పుడే మధ్యలోకి వెళ్ళిపోతున్నాం. స్టేషన్‌కి మామగారో, బావమరిదో ఎవరో వస్తారులే. ఇప్పటిరోజుల్లో మామగారు రారు. వస్తే బావమరిదే రావాలి. లేకపోతే అదీ వుండదు.

ఆ: అసలుకన్న వుపోద్ఘాతం ఎక్కువగా వుంది.

రా: అందులోనేవుంది అందం. బావమరిది వస్తే కాఫీనీళ్ళు పోయించు. మర్చిపోయాను. రిక్షాలో ఎక్కబోక. ఇప్పటి రోజుల్లో అది ఫ్యాషన్ కాదు.

ఆ: మరి ఎలా వచ్చేదోయ్. నడిచి వెళ్లమంటావేమిటి?

రా: అబ్బెబ్బె. మీ అత్తగారివూరు బస్తీయేకదూ. టాక్సీ లుంటాయిలే. ఒక అయిదు రూపాయలు పోతేపోయాయి అందులోనే వెళ్ళు.

ఆ: చంపేస్తున్నావు. డబ్బంతా వెళ్లేటప్పుడే ఖర్చు చేసెయ్యమంటావేమిటి?

రా: మొదటిసారి వెళ్ళేటప్పుడు ఆ మాత్రం దర్జా లేకపోతే ఎలాగ? నువ్వన్నట్టు అత్తగారింటికి వెళ్ళటం హల్వా తినటమా ఏమిటి?

ఆ: కాదులే. చెప్పు.

రా: కారులోంచి దిగగానే మామగారు

వచ్చి కుశల ప్రశ్నలు అడుగుతారు లే. జాగ్రత్తగా సమాధానం చెప్పు. (కొంచం నవ్వి) తలుపు సందుల్లోంచి ఎవరయినా వీక్షిస్తున్నారేమో పరీక్ష చేస్తూ వుండు.

ఆ: (సిగ్గుగా) అబ్బ పోవోయి.

రా: సిగ్గు పడటం సహజమేలే. మొదటిసారి నాకూ అలాగే అయింది. సరే వెళ్లంగానే నువ్వు కట్టుకున్న సూటువిప్పేసి మామూలు బట్టలు వేసుకో. మరదళ్లెవరయినా వున్నారా.

ఆ: ఆహా యిద్దరు.

రా: అయితే చిక్కే. పకోడీలు పెడ్తే జాగ్రత్తగా చూసి తిను. కిళ్లీలు పరీక్ష చేసి నములు. నేనయితే ఆ కిళ్లీలు జేబులో వేసి బజారునుండి తెచ్చుకున్న కిళ్లీలు నమిలేసేవాడిని. తర్వాత చూస్తే వాటి నిండా రాళ్ళు, కారం అబ్బా చాలా వుండేవిలే.

ఆ: ఏమోనోయి. నా మరదళ్లు అసలే గడుగ్గాయిల్లా వున్నారు. ఏం చేస్తారో ఏమో.

రా: అందుకనే జాగ్రత్తగా మెలగాలి. ఎందుకయినా మంచిది బావమరుదలని మంచి చేసుకో, సినిమాలకు తీసుకెళ్తూ వుండు. హోటల్సుకికూడ తీసుకుపోతూ వుండులే. సర్దాపుడితే రాయబారిగా వుపయోగించుకో.

ఆ: చంపేస్తున్నావోయ్.

రా: ప్రమాదం లేదులే. రోజూ డ్రెస్సు మార్చేస్తూ వుండమని చెప్పానుగా. మూగవాడిలాగ కూర్చోకుండా మరదళ్లను దగ్గిరేసుకుని కబుర్లు చెప్తూవుండు. వీలయితే ఏడిపించేస్తూ వుండు. మర్చిపోయాను. అన్నిటికయినా ముఖ్యమయిన విషయం.

ఆ: ఒక్కొక్క విషయం ఒక్కొక్క ప్రాణం తీసేస్తున్నాయి. ఏమయినా తప్పని సరి. సరే చెప్పు.

రా: భోజనాలవిషయంలో నువ్వు వద్దన్నా కొద్దీ వడ్డించేస్తూవుంటారు. కడుపు పండిపోతున్నా తినెయ్యబోక. సాధ్యమయినంతగా వదిలేసెయ్యి. అంతగా ఆకలి అవుతే హోటల్సువున్నాయనుకో. అత్తగారింటికి వెళ్లటం కేవలం అత్తగారితో, మామగారితో, మరదళ్లతో, మరుదులతో మాట్లాడటం కోసమే కాదు.

ఆ: ఇంకెవరున్నారోయ్.

రా: చంపేశావు. అందరికన్నా ముఖ్యమయిన అసలు కథానాయిక లేదుటోయ్, ఆమెకో చూపు చూస్తూవుండు. వీలయితే హట్లాడేసెయ్యి.

ఆ: నీమాటలు నాకేం అర్థం కావటం లేదోయి.

రా: అక్కడకు వెళ్ళినతర్వాత అత్త అవుతుందిలే. గాజుల గలగల వినిపిస్తే వృథాగా పోనియ్యకు.

ఆ: ఇంకేమయినా విషయాలు వుంటే చెప్పవోయ్.

రా: టిఫిన్ కూడ సగం సగమే కానిస్తూ వుండు. అక్కడ ప్రొద్దుపోవటానికి ఏమయినా పుస్తకాలు తీసుకోమరి. మర్చిపోయాను. ప్రెజంటేషన్‌గా ఏమయినా తీసుకువెళ్తున్నావా?

ఆ: ఆ విషయమే మర్చిపోయానోయ్. ఎవరెవరికి తీసుకపోవాలేమిటి?

రా: మిగతావారికి తీసికెళ్ళినా, తీసుకుపోకపోయినా యిబ్బందిలేదు. కథానాయికకు చీర తీసుకుపోకపోతే ఎలాగ?

ఆ: చంపుతున్నావోయ్. తీసుకుపోయినా యివ్వటం ఎలాగ?

రా: ఎలాగేమిటోయ్. మరీ పురాతనపు మనిషిలాగ మాట్లాడితే ఎలాగ? వీలుచూసి కబుర్లలోకి దింపి తీసికెళ్లింది ముట్టచెప్పిరా.

ఆ: సరే నీమాటకు ఎదురుందా?

[శాంతమ్మ ప్రవేశం]

శాం: ఏమిటోయ్ రామం. ఇద్దరూ

"సిగ్గుపడటం సహజమేలే. మొదటిసారి నాకూ అలాగేఅయింది."

★ అల్లుడి ప్రయాణం ★

కూర్చుని రాచకార్యాలు జరుపుతున్నారు.

రా: ఏమీ లేదండీ. ఏదో...ఆనందానికి నూరిపోస్తున్నాను.

ఆ: ఏమిటోయ్ నూరిపోసేది. అన్నీ కోతలమ్మా. ఏమీ లేదు.

రా: అమ్మముందు రహస్యమేమిటోయ్. ఏమీ లేదండి శాంతమ్మగారూ! మన అబ్బాయికి అత్తగారింటికి వెళ్లటమంటే సిగ్గుగా వుందిట. అందుకని...

శాం: అందుకని సిగ్గుతీరుస్తున్నావు కాబోలు. బావుందర్రా. ఎలా అయినా మా అబ్బాయికి తగని సిగ్గోయ్ రామం.

రా: అందుచేత నేనండీ నూరిపొయ్యటం. వింటున్నావా ఆనందం. అంతసిగ్గు పనికి రాదోయ్. ఎంతయినా అత్తవారింటికి పోవటం సిగ్గేమిటోయ్.

ఆ: (విసుగ్గా) అబ్బ. నన్ను చంపకండి. ఎప్పుడూ వేళాకోళాలేనా ఏమిటి?

రా: ఉన్నమాటంటే వులుకెక్కువట. సరేలే. మధ్య నాకెందుకు? ఏమండోయి శాంతమ్మగారూ! స్నేహితుణ్ణి కాబట్టి నా ధర్మం నేను నెరవేర్చుకున్నాను. ఆపైన అతని యిష్టం.

శాం: అవున్లే బాబూ! ఏమో యీ కాలం కుర్రాళ్ళని నమ్మలేం. మొదటిసారి యిలాగే అంటారు. ఇక తర్వాత యింట్లో వుండమన్నా వుండరులే.

ఆ: (కొంచం కోపంగా) వుండక ఎక్కడికెళ్తా నేమిటి?

శాం: అదే తెలుస్తుందిలే అబ్బాయి. నీలాంటివాళ్లు ఎంతమంది 'వెళ్లంవెళ్లం' అని చెప్పి తీరా వెళ్ళింతర్వాత అక్కడినుంచి రాలేక గింజుకులాడుతున్నారు?

రా: మన ఆనందం అటువంటి రకం కాదులెండి.

శాం: ఆఁ ఏంకాదో అంతా మాయ. చెప్పలేం బాబూ, ఆగస్మాత్తుగా చిన్నప్పట్నుంచీ పెంచి పెద్దచేసిన తలిదండ్రుల్ని మరిచిపోతారు.

ఆ: (కోపంగా) ఇంక ఆ పురాణం అపరా అమ్మా మీగోల. అసలు యిలా గోల పెడితే నేను వెళ్లనే వెళ్ళను.

శాం: ఇదెక్కడి గోల అబ్బాయి. చదవేస్తే వున్న మతి పోతుందన్నారు. ఇంకెప్పుడూ యిలా అనబోక. ఎవరన్నా వింటే నవ్వి పోగలరు.

రా: అబ్బే అవన్నీ డాబులులెండి. మీరు మాట్లాడ కూరుకోండి. ఎందుకు వెళ్లడో చూస్తాను.

శాం: ఏమో నాయనా! అసలే తిక్క మనిషి.

రా: మీకేం పర్వాలేదండి. నేనున్నాను కదా. మీరు, నేనూ కలిసి వేళాకోళాలాడితే సిగ్గుపడ్డాడు.

ఆ: సిగ్గుకాదు. నేను వెళ్ళను.

శాం: ఆఁ ఆఁ చూశావా నాయనా వున్నకొద్ది పెచ్చు పెరుగుతోంది.

రా: మీరుండండి, ఏదోకోపంవచ్చింది. నేను సరిచేస్తానుగా. (మంచిగా)ఆనందం! ఆనందం! ఏమిటోయి కథ. చెప్పవేం.

ఆ: కథాలేదు గిథాలేదు. నా కిష్టం లేదు. నేను వెళ్ళను. బలవంతం ఏమిటి?

శాం: చూశావా నాయనా! తిక్క తిరిగితే వాడంతే. ఏమో రామం బాబూ! నువ్వే ఎలా అయినా మనస్సు తిప్పెయ్యి.

రా: 'మీరేం గాబరాపడకండి. ఏమోయి ఆనందం! అలా అంటున్నావేమిటోయ్.

ఆ: చెప్పానుగా నాకిష్టంలేదని నన్ను విసిగించబోకండి.

రా: సరేలే. అలా వదిలేస్తే అది ధర్మం ఎలా గవుతుంది. కోపం మాని అసలు సంగతి చెప్పవోయ్.

ఆ: (విసుగ్గా) అయితే చెప్పెయ్యమంటావా?

రా: ఊఁ.

ఆ: లేకపోతే ఏమిటోయ్ వాళ్ళ మర్యాద. వాళ్ళు వచ్చి తీసుకెళ్ళాల్సింది పోయి వుత్తరంముక్కరాస్తే వస్తానను కున్నారేమిటి?

రా: (నవ్వి) చంపేశావోయ్ అంత మట్టుకు సంతోషించు. నా మట్టుకు నాకు వుత్తరం ముక్కయినా రాలేదు. అయినా వూరుకున్నానేమిటి! పండగ పదిరోజులు వుందనగానే వెళ్లిపోయాను.

శాం: అసలు రాత్రినుంచీ ఒకటే గోల పెడుతున్నాడోయి రామం! తను వెళ్ళనంటాడు. నాకు తెలియక డుగుతాను. అదేం మర్యాదోయి.

ఆ: వాళ్ళు వుత్తరం ముక్క రాసి రమ్మనటం మర్యాదేమిటీ?

శాం: నీకు నేను చెప్పలేనబ్బాయి. నువ్వయినా చెప్పవోయ్ రామం బాబూ.

రా: చెప్తున్నాను కదండి. ఎలాగయినా ఆనందం యీ కాలంలో వుండవలసిన మనిషి కాదండి.

శాం: అదే నాయనా వచ్చినచిక్కు. వుత్త మూర్ఖత్వం.

రా: అసలు అతనికి వెళ్ళటం సిగ్గండీ!

ఒకావిడ:- ఏమేసుబ్బులూ. నీపేరు రాధని మార్చుకున్నావేమే?

సుబ్బులు:- ఇప్పటి పద్ధతికి యీపేరు మోటుగా ఉందని మా ఆయనే మార్చేసేరు.

మొదటి ఆవిడ:- బాగానే ఉంది. అయితే మీఆయన పేరేమిటి?

సుబ్బులు-ఆయన పేరు పిచ్చయ్య.

—ఎ. వి. రత్నం, గూటాల.

ఆ కారణంచేత మర్యాద చెయ్యలేదని వేరే వంక పెడుతున్నాడు. అంతేనా ఆనందం?

ఆ: మీరు ఎన్నయినా చెప్పండి. నేను వెళ్ళనిమాట ఖాయం.

శాం: అబ్బబ్బ. ఎంతచెప్పినా వినడేం కర్మ. ఏమిట్రా బాబూ. అటు వాళ్లకూ కోపం వస్తుందె, ఇటు మీ నాన్నగారికీ..

ఆ: ఎవరికి కోపంవచ్చినా లెక్కచెయ్యవలసిన అవసరం కనిపించదు. అసలు యిందులో బలవంతం చేయవలసిన అగత్యం ఏమిటో అర్థంగాకుండా వుంది.

[మాధవరావు ప్రవేశం]

మా: (హడావుడిగా ప్రవేశించి)ఏమిట్రా అబ్బాయి. సిద్ధమయ్యావా?

శాం: ఏం సిద్ధం కావటమో! మీ అబ్బాయి బుర్ర కొంచం వక్రించింది.

మా: అదేం? అలా అంటున్నావ్.

రా: ఏమీ లేదండి. పాపం సిగ్గుపడుతున్నాడు. అతనే వెళ్తాడులెండి.

మా: ఏడిసినట్టుంది. సిగ్గుపడవలసిన సమయమా యిది. ఇప్పుడు పదకొండున్నరయింది. పన్నెండింటికే బండీ. ఊఁ. ఊఁ. త్వరగా తయారవాలి.

శాం: (ఆశ్చర్యంగా) అదేమిటండీ! అంత తొందరగా పంపిస్తున్నారే. రేపుగా వెళ్ళవలసింది.

ఆ: నాన్నగారూ! ఈ విషయంలో మాత్రం బలవంతం చేయకండి.

శాం: చూశారా? అదేనండీ గోల యిందాకట్నుంచీ.

మా: గోలాలేదు గీలాలేదు గాని త్వరగా తయారుకమ్మను.

ఆ: నన్నవసరంగా...

మా : అనవసర మేమిటోయ్ అవత్త కొంపలంటుకు పోతుంటేను.

శాం : (ఆశ్చర్యంగా) అదేం ?

మా : కోడలుకు జ్వరం బాగా వచ్చేసిందిట. త్వరగా రమ్మని వైర్ యిచ్చారు. ఇదుగో చూడవోయ్ రామం.

రా : అవునండీ! అయితే త్వరగా బయల్దేరాలి. చప్పున సర్దుకోవోయి సామాన్లు. ఏమోయి ఆనందం.

శాం : ఆఁ ఆఁ కోడలుకి జ్వరం బాగా వుందా? ప్రమాదం కాదుగదా. అబ్బాయొక్కడే ఏమిటండీ. మనంకూడా వెళ్దాం.

మా : మనం ఎలా వెళ్తామే. వరే ఆనంద్. నువ్వొళ్ళగానే ఎలాగుందో వుత్తరం రాయి, తప్పని సరి అయితే మేమూ వస్తాం.

ఆ : (జాలిగా) పోనీ మీరు కూడ రారాదూ అమ్మా!

మా : మాకు వీలు ఎలా అవుతుందిరా ? ఇక్కడ పాడీ అదీ వుందా ? వెళ్లంగానే వుత్తరం రాయమన్నానుగా.

శాం : పోనీ రామం ! నువ్వు వెళ్ళవోయ్. అబ్బాయికి సాయంగా.

రా : వెళ్ళటానికి నాకేమీ యిబ్బంది లేదుగానీ యిక్కడ నాకు అర్జంటుగా కోర్టు పనులు ఏడిశాయి సమయానికి. అన్నీ సమయానికే వస్తాయి.

శాం : (భర్తతో) అసలు మీకు వైరు ఎలా అందింది ! ఆఫీసుకు వెళ్ళారుగా.

మా : ఆఫీసుకే వచ్చింది. సరే త్వరగా బయల్దేరమను. నేను మళ్ళీ వెళ్లిపోవాలి.

రా : రావోయి ఆనందం ! చప్పున బట్టలు సర్దుకో. స్టేషన్ దాకా వస్తాను.

ఆ : ఉండవోయి. నన్ను అగాధంలో వదిలిపెట్టి వెళ్లిపోయారు. ఆఖరికి నువ్వుకూడ యిలా మోసం చేస్తావనుకో లేదోయ్.

శాం : ఏం చెయ్యనుమరి. నాకుమాత్రం నిన్ను అన్యాయం చెయ్యటం సరదానా ఏమన్నా నా ?

మా : ఊఁ, యింకా యిక్కడే కూర్చున్నారూ. త్వరగా బయల్దేరాలి. టైము అయిపోతూంది.

శాం : ఉత్తరం రాస్తావు కదూ. అక్కడకు చేరుకోంగానే.

ఆ : (కోపంగా)హుఁ. రాస్తాను. మీకేం? మీరు కూడ వస్తే నాకీ భారం లేకుండా పోయేదా ? కూర్చుని కబుర్లు చెపుతారు.

మా : కబుర్లు తరువాతోయి. ఇది తప్పితే మళ్లీ ఆరింటిదాకా ట్రయిను లేదు.

రా : అవునోయి ఆనందం. చప్పున డ్రెస్ చేసుకురా.

ఆ : (నిట్టూర్చి) సరే. తప్పుతుందా ?

(లోపలికి వెళ్తాడు)

శాం : అసలుఏంజ్వరమయివుంటుందండీ!

మా : నాకు మట్టుకు ఏం తెలుసు ? కలగన్నానా ఏమయినానా ?

శాం : అహ. ప్రమాదం లేదుగదా అని.

మా : ఏ మోనే బాబూ మీ ఆడవాళ్లతో వచ్చిన చిక్కు యిదే. నీ కెంత తెలుసో నాకూ అంతే తెలుసా ?

శాం : ఏమోనండీ మా కంగారు మీకేం అర్థమవుతుందీ ?

రా : ఏమీ భయంలేదులెండి. ఏమయినా ప్రమాదం వుంటే మన ఆనందం వెంటనే వుత్తరం రాస్తాడుగా.

(ఆనందరావు వస్తాడు).

మా : ఏరా సిద్ధమయ్యావా ? మరివేగం వెళ్లండి. అన్నట్టు డబ్బేమయినా కావాలా!

ఆ : అక్కర్లేదు.

రా : వెళ్తున్నామండీ.

[ఆనందరావు, రామారావు నిష్క్రమిస్తారు.)

శాం : హు. ఏలా అయితేనేం వెళ్లాడు. ఇందాక మీరు లేరుగాని వెళ్ళనని ఎంత మారాం పట్టాడని.

మా : ఏదో పాపం కుర్రతనం. ఎలా అయినా మన అబ్బాయి యీ కాలంలో వుండవలసినవాడు కాదులే. సరేలే. నేనింక ఆఫీసుకు వెళ్లిపోతాను. తలుపు వేసుకో. (నిష్క్రమణ).

శాం : పాపం. వెళ్లనంటే వెళ్లనన్నాడు. చివ్వరికి ఏలాగైతేనేం తప్పనిసరి ప్రయాణమయింది. అయినా బయటికి చెప్పడుగాని అబ్బాయికి మాత్రం వెళ్ళాలనుండదూ ! భార్యకు జబ్బుగా వుందంటే ముఖం ఎలా మాడిపోయిందో! అయినా ఏదో... కుర్రతనం. (నిష్క్రమణ). ★

అతిమూత్రవ్యాధి

వారం రోజులలో నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు అసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్ సులిన్ ఇన్ జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్ జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము. దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపోర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స, దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్ జెక్షన్లు అవసరం లేదు, ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)

సమర్థతకు ఆరోగ్యమునకు ...

ఈనోస్ 'ఫ్రూట్ సాల్ట్'

Eno's 'Fruit Salt'

ఉదయమున మేల్కొనగానే

"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను

. మాటలు రిజిస్టర్డు ట్రేడ్ మార్కులు